క్లుప్తంగా

కార్తికేయుని సన్నిధిలో ఎమ్మెల్యే సింహాద్రి



మోపిదేవి: మోపిదేవిలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం ఆలయ అర్చకులు బుద్దు సతీష్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే సింహాద్రికి ఆలయ ఏసీ ఎన్‌ఎస్ చక్రధరరావు స్వామి వారి లడ్డూ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు.

చిన్ననాటి స్నేహితునికి రూ.72,500 సాయం



చల్లపల్లి/ కోనేర క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్ననాటి స్నేహితునికి మిత్రులందరూ కలిసి రూ.72,500 ఆర్థిక సాయం చేశారు. కొత్త మాజేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1997 లో చదువుకున్న పూర్వ విద్యార్థి భోగిరెడ్డిపల్లికి చెందిన అనిశెట్టి విద్యాసాగర్ ఇటీవల క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతున్నాడు. విద్యాసాగర్ ఆర్థిక పరిస్థితి గమనించిన బావిశెట్టి రమేష్, తలుపుల వెంకటేశ్వరరావు, సీహెచ్ రామకృష్ణ చొరవతో స్నేహితులంతా కలిసి విద్యాసాగర్‌కు శనివారం రూ.72,500 ఆర్థిక సాయం అందజేశారు.

సారా స్థావరాలపై దాడులు



కోనేరుసెంటర్: బందరు, పెడన మండలాల్లో సారా స్థావరాలపై పోలీసులు శనివారం దాడులు చేశారు. దాడుల్లో పెద్దమొత్తంలో సారాను స్వాధీనం చేసుకున్నారు. భారీ స్థాయిలో బెల్లపుఊటను ధ్వంసం చేశారు. బందరు మండలంలోని పెదకరగ్రహారం, కొత్తరెడ్డిపాలెం గ్రామాలతో పాటు పెడన మండలంలోని మడక, ఈదుముడి గ్రామాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించిన పోలీసులు నాలుగు గ్రామాల్లో సుమారు 61 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 2,150 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్. హరిబాబు, ఎస్‌ఐలు చాణక్య, రవిచంద్రకుమార్, ఆయా స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

కోనేరుసెంటర్: మచిలీపట్నానికి చెందిన ఓ బాలిక అదృశ్యమైంది. సీఐ ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. వర్రేగూడెంకు చెందిన బాలిక నగరంలోని ఓ ప్రభుత్వ కళాశాలలో ఎంఎల్‌టీ చదువుతోంది. కొన్ని రోజులుగా ఇంట్లో ఉంటోంది. ఈ నెల 7వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి సంచిలో బట్టలు సర్దుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. అలా వెళ్లడాన్ని గమనించి సమీప బంధువు తల్లితండ్రులకు విషయం తెలిపింది. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీశారు. అయినా ఆచూకీ లభించలేదు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శ్రీహరిరావుకు నివాళి

మచిలీపట్నంటౌన్: సీపీఐ నాయకుడు మోదుమూడి శ్రీహరిరావు 24వ వర్ధంతి కార్యక్రమం నగరంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. శ్రీహరిరావు చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ నాయకులు మాట్లాడుతూ శ్రీహరిరావు పలు అంశాలపై అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, తుమ్మ చినకొండయ్య, కోదాటి నారాయణరావు, తాడిపర్తి తాతయ్య, లింగం ఫిలిప్ పాల్గొన్నారు.

వంటశాల నిర్మాణానికి విరాళం

వేకనూరు(అవనిగడ్డ): వేకనూరులోని శ్రీనివాసా కల్యాణ మండపంలో వంటశాల నిర్మాణానికి శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాంకిశోర్ నాయుడు రూ.11 వేల విరాళాన్ని కమిటీ సభ్యులు కృష్ణమాచార్యులుకు అందించారు. భోగాది చంద్రశేఖర్, రేమాల శ్రీనివాసరావు, బచ్చు శ్రీనివాసరావు, సురేష్ పాల్గొన్నారు.

11న ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

కోనేరుసెంటర్: హెటిరో ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కోసం ఈనెల 11వ తేదీన ఇంటర్వ్యూలు జరుగుతాయని కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి తెలిపారు. ఎమ్మెస్సీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ, అనలైటికల్ కెమిస్ట్రీ, ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ, ఇన్‌స్ట్రుమెంటల్ కెమిస్ట్రీ చదివిన అభ్యర్థులు క్యూ ఏ, క్యూ సీ, ఆర్ అండ్ డి విభాగాలలో జూనియర్ ఆఫీసర్ ఉద్యోగాలకు అర్హులన్నారు. బీఎస్సీ, బీకామ్, బీఏ అభ్యర్థులు ప్రొడక్షన్‌లో జూనియర్ కెమిస్ట్ ఉద్యోగాలకు అర్హులని చెప్పారు. ఐటీఐ ఫిట్టర్, డిప్లొమా మెకానికల్ అభ్యర్థులు జూనియర్ టెక్నీషియన్ ఉద్యోగాలకు అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు ఒరిజినల్ సర్టిఫికెట్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో ఉదయం 9 గంటలకు కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హాజరుకావాలని కోరారు.



మోపిదేవిలో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



బందరు పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పేర్ని కిట్టు, మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ



పడతడికలో కేకు కట్ చేస్తున్న జెడ్పీటీసీ రత్నకుమారి



పంబలగూడెం సెంటర్‌లో నివాళులర్పిస్తున్న పేర్ని కిట్టు, నాయకులు



బందరులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముస్లిం పెద్దలు

వైఎస్సార్ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి
- రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

అవనిగడ్డ: ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108తో పాటు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. వైఎస్సార్ జయంతి కార్యక్రమం శనివారం అవనిగడ్డ, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వంతెన సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే సింహాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్తశుద్ధితో పనిచేశారని, అందుకే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలంతా వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్నారని చెప్పారు. ఆయన ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ లక్షలాది మంది ప్రాణాలను కాపాడగా, రీయింబర్స్‌మెంట్ పథకం ఎందరో పేదలకు ఉన్నత విద్యను అందించిందని చెప్పారు. వైఎస్ హయాంలో ఏర్పాటు చేసిన 108 వైద్యసేవలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. ఆయన బాటలోనే తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ పథకాలు ప్రజలు మర్చిపోరు..

నాగాయలంక: నాగాయలంక సాయిబాబా మందిరం సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు భోగాది వెంకట శేషగిరి రావు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి చేపట్టిన రైతు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని చెప్పారు. అనంతరం నాగాయలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, ఏపీ స్టేట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది వెంకట నారాయణ (చిన్నారి), వైస్ ఎంపీపీలు పరిశె అమ్మన్న, చాట్రగడ్డ బాబూరావు, తోట కృష్ణ, బీసాబత్తుని ప్రసాద్ పాల్గొన్నారు. మండలంలోని బిల్లీగ్రాహం నగర్, ఈలచెట్లదిబ్బ, భావదేవరపల్లి తదితర గ్రామాల ప్రధాన కూడళ్లలో నాయకుల ఆధ్వర్యంలో మహానేత జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.

కృత్తివెన్ను: వైఎస్సార్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల భారీ కేకులను కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమాలలో జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, మండల కన్వీనర్ వెంకట్రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన వైఎస్సార్ జయంతి వేడుకలు..

మోపిదేవి: మోపిదేవి ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. కోసూరువారిపాలెంలో సర్పంచ్ కోసూరు అనూష, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్‌బాబు వైఎస్సార్ భారీ విగ్రహానికి పూలమాల వేశారు. ఉత్తర చిరువోలులంకలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ రెడ్రౌతు వెంకట రమణ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు నందిగం మేరీరాణి, గరికిపాటి వెంకటేశ్వరరావు, కొలసాని వెంకటకృష్ణ, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్ బాబు, నాయకులు పాల్గొన్నారు.



అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి

చిరస్మరణీయుడు వైఎస్సార్

పెడన: సంక్షేమ పథకాల అమలుతో నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని పెడన పట్టణంలోని మంత్రి కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి, బందరు రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద భారీ విగ్రహానికి, 15, 16వ వార్డులలోనూ, బంటుమిల్లి రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయలక్ష్మీ పీఏసీఎస్ రోడ్డు, తోటమూల సెంటర్‌లోని విగ్రహాలకు మంత్రి జోగి రమేష్‌తో పాటు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు. పీఏసీఎస్‌రోడ్డు వద్ద నిరుపేదలకు చీరలను పంపిణీ చేశారు. మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ ఎండీ ఖాజా, వైస్ చైర్మన్ బైలపాటి జ్యోతి, ఫ్లోర్‌లీడర్ బళ్ల గంగయ్య, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు కటకం నాగకుమారి, రెహతున్నీసా, గోపీ, జయేష్, సతీష్, సుబ్రహ్మణ్యం, కరుణకుమారి, ఎంపీపీ వాణి, పట్టణ, మండల కన్వీనర్లు మల్లి, నాగబాబు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పెడన బందరు రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జోగి రమేష్, తదితరులు

రైతు బాంధవుడు వైఎస్సార్..

కోనేరుసెంటర్: రైతు బాంధవుడు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పేర్ని కిట్టు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తంటేపూడి కవితా నోబుల్, లంకా సూరిబాబు, చిటికిన నాగేశ్వరరావు, శీలం మారుతీరావు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఎస్‌ఎన్ గొల్లపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ ఎం. మోహననాంచారయ్య, సచివాలయ కన్వీనర్లు గణేశున రమేష్, వెంకటేశ్వరరావు, బోలెం సత్యనారాయణ, బొల్లా వెంకటేశ్వరరావు, బెజవాడ జేజిబాబు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో సుస్థిర స్థానం..

మచిలీపట్నంటౌన్: పేదల హృదయాల్లో వైఎస్సార్‌కు సుస్థిరస్థానం ఉందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. జిల్లా కోర్టు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పేర్ని కిట్టు కేక్ కట్ చేశారు. ఆనందపేట, పంబలగూడెం, నాగపోతరావు సెంటర్, ఓగీసు పేటల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పేర్ని కిట్టు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఓగీసుపేట రెల్లీస్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, లంకా సూరిబాబు, తంటిపూడి కవిత, పలు డివి జన్ల కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ డివిజన్ల ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్‌తో లబ్ధి పొందిన యువత..

వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ముస్లింలకు అమలు చేసిన నాలుగు శాతం రిజర్వేషన్‌తో ఈ వర్గానికి చెందిన ఎంతోమంది యువత ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ సదురుద్దీన్ ఖురేషి అన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి సదురుద్దీన్‌తో పాటు పలువురు ముస్లిం పెద్దలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎండీ మునీర్, హఫీజ్, నసీర్, ముసా సాహెబ్, రహమాన్, షఫీ, జానీ, జమాల్, ఇజహార్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి: స్థానిక ప్రధాన కూడలిలో వైఎస్ చిత్రపటానికి జెడ్పీటీసీ రాజులపాటి కల్యాణి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఒకటో వార్డులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ దిల్‌షాద్ నజరానా, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతారామారావు (ఫణి), సీహెచ్‌సీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, నాయకులు వెనిగళ్ల తారక జగదీష్, లంక రాజు, జాస్మిన్, మేరుగు రమేష్, పరుచూరి వెంకన్నబాబు, జేసీఎస్ కన్వీనర్ యడ్ల జగదీష్, పఠాన్ కరిముల్లాఖాన్, రాజులపాటి భద్రి, దాసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అల్లంశెట్టి చలం, కోట ఆంజియ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.

వాడవాడలా మహానేత జయంతి..

కోడూరు: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను కోడూరు, చుట్టుపక్కల గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ సీపీ శ్రేణులు మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. లింగారెడ్డిపాలెం, మెరకగౌడపాలెం, వడ్డెర కాలనీ, వంతెన సెంటర్, రామకృష్ణాపురం, ఊటగుండం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు ఆయా గ్రామ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. కోడూరు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. పోటుమీద, మందపాకల, విశ్వనాథపల్లి గ్రామాల్లో మహానేత భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పార్టీ నేతలు, అభిమానులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, మండల కన్వీనర్ పరిశె మాధవరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం బసవయ్య, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య, దాసరి వెంకటేశ్వరరావు, బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు చేబోయిన కృష్ణారావు, వెన్నా ప్రసాద్, లంకే రవి, ట్రేడ్ యూనియన్ కన్వీనర్ ఆకురాతి తాతయ్య పాల్గొన్నారు.



గూడూరులో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద కేకు కట్ చేస్తున్న మంత్రి జోగి రమేష్

పాగోలులో అన్నదానం..

పాగోలు(చల్లపల్లి): ఎస్సీల దైవంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వారికి సంక్షేమ పథకాలు అందించారని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పైడిపాముల వెంకటేశ్వరరావు అన్నారు. పాగోలు ఎస్సీ కాలనీలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొంతు భాస్కరరావు జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. సర్పంచ్ తోట శ్రీనివాసరావు, పార్టీ ఎస్సీ నాయకులు ముళ్లపూడి జగన్, కొడాలి బుజ్జి, ముసలయ్య, గాబ్రియేల్ పాల్గొన్నారు.

ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర ..

ఘంటసాల(అవనిగడ్డ): రైతు సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు బాంధవుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీలత అన్నారు. ఘంటసాల కేవీకేలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. శాస్త్రవేత్త మాట్లాడుతూ వైఎస్ పాలనలో వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలను వివరించారు. అనంతరం పలువురు రైతులకు ఎంటీఎం 1061 విత్తనాలను శాస్త్రవేత్త శ్రీలత అందించారు. కేవీకే శాస్త్రవేత్తలు మంజువాణి, నవీన్, యశ్వంత్ కుమార్, రేవతి, వెంకటలక్ష్మీ, కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

వాడవాడలా వేడుకలు..

గూడూరు: గూడూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కేక్ కట్ చేశారు. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా మన మధ్య లేకున్నా రాష్ట్ర ప్రజల గుండెల్లో శాశ్వతంగా కొలువై ఉన్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకుడు గొరిపర్తి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, యువ నాయకుడు జోగి రాజీవ్, తలుపుల వెంకట కృష్ణారావు, లింగం సులోచనా రాణి, ఎండీ కరీముల్లా పాల్గొన్నారు. తరకటూరులో ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలవరంలో వైస్ ఎంపీపీ పిచ్చుక గంగాధరరావు, కంకటావలో వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, మల్లవోలులో ఆర్బీకే చైర్మన్ పర్లం మహాలక్ష్మయ్య నాయుడు, సర్పంచి బొర్రా సాంబశివయ్యల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.



చల్లపల్లిలో కేకు కట్ చేస్తున్న జెడ్పీటీసీ రాజులపాటి కల్యాణి



కోడూరులో వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



నాగాయలంకలో నివాళులర్పించి కేకు కట్ చేసిన నాయకులు



బంటుమిల్లిలో కేకు కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఘంటసాల కేవీకేలో నివాళులర్పిస్తున్న ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, శాస్త్రవేత్తలు, రైతులు

బంటుమిల్లి మండలంలో..

బంటుమిల్లి: స్థానిక సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. జానకీరామపురం, కంచడం, అర్తమూరు, జయపురం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ వైఎస్సార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. చినబాబు, వైస్ ఎంపీపీ ఓ. చిన్నారిబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టి. శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ కె. సుబ్బారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి. బాబూరావు, ఎం. రాజబాబు, పి. బుజ్జి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆర్‌బీకే చైర్మన్లు, పార్టీ అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అరవింద్ కుమార్‌కు ఎంపీ బాలశౌరి పరామర్శ

మచిలీపట్నంటౌన్: పుత్రశోకానికి గురైన ఎస్సీ, ఎస్టీ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దళిత ఉద్యోగ సంఘ నాయకుడు నాదెళ్ల అరవింద్ కుమార్‌ను శనివారం బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి పరామర్శించారు. అరవింద్‌కుమార్ కుమారుడు నాదెళ్ల శ్రుత్ (32) గుండెపోటుతో ఈ నెల 6వ తేదీన మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ బాలశౌరి అరవింద్ కుమార్ నివాసానికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శ్రుత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్, నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, తంటిపూడి కవిత థామస్ నోబుల్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. ఆశాలత, బీసీ సంఘ నాయకుడు కొనకళ్ల బుల్లయ్య, జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు బండి రామకృష్ణ అరవింద్ కుమార్‌ను పరామర్శించారు.



అరవింద్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎంపీ బాలశౌరి

యూకే అండ్ యూరప్ వింగ్ ఆధ్వర్యంలో నివాళి

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ యూకే అండ్ యూరప్ వింగ్ ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. లండన్‌లోని కొవెంట్రీ యూనివర్సిటీలో ఎంబీఏ చదువుతున్న మచిలీపట్నానికి చెందిన వి. బెన్‌క్రైస్ట్ లండన్‌లో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జగన్ వీరాభిమానిగా పేరున్న బెన్ క్రైస్ట్ జగన్‌ను అనుకరిస్తూ పలు ప్రదర్శనలు ఇచ్చారు. వైఎస్సార్ కుటుంబంపై ఉన్న ప్రేమాభిమానాలతో శనివారం లండన్‌లో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. స్థానిక రత్నం స్కూల్ కరస్పాండెంట్‌గా, వైఎస్సార్ సీపీ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన ప్రతాప్ మాస్టారుకు బెన్‌క్రైస్ట్ మనవడు కావటం విశేషం.



రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే భరోసా

వక్కచివర(నాగాయలంక): గణపేశ్వరం–బిల్లీగ్రాహం నగర్ (వక్కచివర పంచాయతీ) ప్రధాన కూడలిలో పెదగొడపాలెం మెయిన్ రోడ్డు ప్రాథమికోన్నత పాఠశాల వద్ద రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. వక్కచివరలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు పాల్గొని రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ రోడ్డుపై గుంతలు పడి వర్షానికి నీరు నిలుస్తోందని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రోటరీ క్లబ్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని దిశా పోలీస్‌స్టేషన్ సీఐ ఆర్‌జే రవికుమార్ అన్నారు. రోటరీ క్లబ్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారోత్సవం శనివారం రాత్రి స్థానిక రోటరీహాల్‌లో జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షునిగా లింగం మోజెస్, కార్యదర్శిగా కె. అనుపమ ముఖర్జీ బాధ్యతలు స్వీకరించారు. వీరితో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ రవికుమార్ మాట్లాడుతూ ఏడాది కాలంగా అనుపమ ముఖర్జీ కార్యదర్శిగా ఉంటూ పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు, అవగాహన, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారన్నారు. రానున్న రోజుల్లో రోటరీ సేవలు మరింత విస్తృతం చేసి పేదలను ఆదుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఎ. జ్యోతి, సీనియర్ రొటేరియన్లు చిత్తజల్లు సాయిప్రసాద్, ధన్వంతరీ ఆచార్య, అజ్మతున్నీసా తదితరులు పాల్గొన్నారు.



లింగం మోజెస్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న సయ్యద్ అనీస్